सत्यमेव जयते

# ఆత్మ నిర్భర్ భారత్

## పార్ట్ 1 : ఎం.ఎస్.ఎం.ఈ.లతో సహా వ్యాపారాలు

13.05.2020



# ప్రధాన మంత్రి విజన్

- ఆత్మ నిర్భర్ భారత్ లేదా స్వావలంబన భారత్ ఉద్యమానికి పిలుపు

- ఆత్మ నిర్భర్ భారత్ యొక్క ఐదు స్తంభాలు – ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపాయాలు, వ్యవస్థ, ఉత్సాహవంతమైన జనశక్తి మరియు డిమాండ్

- 20 లక్షల కోట్లతో ప్రత్యేక ఆర్థిక మరియు సమగ్ర ప్యాకేజీ – ఇది భారతదేశ జి.డి.పి.లో 10 శాతానికి సమానం

- కుటీర పరిశ్రమలు, ఎం.ఎస్.ఎం.ఈ.లు, కార్మికులు, మధ్యతరగతి, పరిశ్రమలు వంటి వివిధ విభాగాలకు సహకారం అందించే ప్యాకేజీ

- ఆయా రంగాల్లో గట్టి సంస్కరణలు దేశాన్ని స్వావలంబన దిశగా తీసుకువెళతాయి.
- స్థానిక ఉత్పత్తుల ఉద్యమం దిశగా గొంతు ఎత్తేందుకు, వాటిని ప్రపంచ వ్యాప్తంగా విస్తృతం చేసే దిశగా ఇది సరైన సమయం.



# ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన ప్యాకేజీ (1)

1.70 కోట్లతో ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద కరోనా వైరస్ కు వ్యతిరేకంగా పోరాటం చేయడంలో భాగంగా పేదలకు సహాయం చేసే ఉపశమన ప్యాకేజీ.

· ఆరోగ్య కార్యకర్తలు 50 లక్షల రూపాయల బీమా రక్షణ

· 80 కోట్ల మంది పేద ప్రజలకు 3 నెలల పాటు ఒక్కో వ్యక్తికి 5 కిలోల గోధుమలు లేదా బియ్యాన్ని ఉచితంగా అందజేయడం.

· ప్రతి ఇంటికి వచ్చే మూడు నెలల్లో 1 కిలో పప్పులను ఉచితంగా అందజేస్తారు.

· 20 కోట్ల మంది మహిళల జనధన్ ఖాతాల్లోకి మూడు నెలల పాటు నెలకు 5 వందల రూపాయల చొప్పున జమ.

· 8 కోట్ల పేద కుటుంబాలకు మూడు నెలల కోసం, 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేయడం.

· 13.62 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఎం.ఎన్.ఆర్.ఈ.జి.ఏ. వేతనాలను 182 రూపాయల నుంచి 202 రూపాయలకు పెంపు.

· మూడు కోట్ల మంది పేద వృద్ధులు, పేద వితంతువులు, పేద దివ్యాంగులకు ఎక్స్ గ్రేషియా కింద నెలకు వెయ్యి రూపాయలు.









# ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన ప్యాకేజీ (2)

· 8.7 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూర్చే దిశగా ఇప్పటికే ఉన్న పి.ఎం – కిసాన్ యోజన కింద రైతులకు ముందస్తు చెల్లింపు కింద 2 వేల రూపాయలు అందజేశారు.

· భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని కోట్లాది మంది కార్మికులకు ఉపశమనం కోసం వినియోగించడానికి అనుమతి.

· నెలకు 15 వేల లోపు వేతనాన్ని సంపాదించే కార్మికులకు, 100 మంది కంటే తక్కువ మంది కార్మికులను కలిగి ఉన్న వ్యాపారాల్లో నెలవారీ వేతనాల్లో 24 శాతం వారి పి.ఎఫ్. ఖాతాల్లోకి వచ్చే మూడు నెలల వరకూ క్రెడిట్ చేయడం.

· ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ ఈ.పి.ఎఫ్. కింద రిజిస్టర్ అయిన ఐదు కోట్ల మంది కార్మికులు తమ ఖాతాల నుంచి 75 శాతం మొత్తంలో లేదా మూడు నెలల వేతనంలో ఏది తక్కువైతే అది తిరిగి చెల్లించడని అడ్వాన్స్ పొందవచ్చు.

· 6.85 కోట్ల కుటుంబాలకు సహకరించే విధంగా మహిళా స్వయం సహాయక బృందాలకు అనుషంగిక ఉచిత రుణాల పరిమితిని 10 లక్షల నుంచి 20 లక్షలకు పెంపు.

· వైద్య పరీక్షలు, స్కానింగ్ మొదలైన సౌకర్యాలను పెంచడానికి మరియు భర్తీ చేయడానికి జిల్లా ఖనిజ నిధి (డి.ఎం.ఎఫ్) వినియోగించబడుతుంది.






# ఇతర చర్యలు - 1

· భారత ప్రభుత్వ అభ్యర్థన మేరకు, ఆర్.బి.ఐ. రాష్ట్రాల వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్ పరిమితులను 60 శాతం మేర పెంచింది. అదే విధంగా ఓవర్ డ్రాఫ్ట్ పరిమితులను కూడా మరింత పెంచింది.

· 5 లక్షల రూపాయల వరకూ పెండింగ్ లో ఉన్న ఆదాయ పన్ను వాపసు జారీ చేసింది, దీని వల్ల తక్షణమే 14 లక్షల మంది పన్ను చెల్లింపుదారులకు ప్రయోజనం చేకూరింది.

· పెండింగ్ లో ఉన్న అన్ని వాపసు మరియు లోపం దావాల కోసం స్పెషల్ రిఫండ్ అండ్ డ్రాబ్యాక్ డిస్పోజల్ డ్రైవ్ అమలు చేయబడింది.

· పైన పేర్కొన్న రెండు చర్యల కారణంగా 18 వేల కోట్ల రూపాయల వాపసు జరిగింది.

· అత్యవసర ఆరోగ్య ప్రతిస్పందన ప్యాకేజీ కోసం 15 వేల కోట్ల రూపాయలు మంజూరు.



# ఇతర చర్యలు - 2

· స్టాట్యుటరీ మరియు కాంప్లియన్స్ విషయాల్లో సడలింపు అందించడబడింది. అవి....

· ఆదాయపు పన్ను రిటర్న్స్ కోసం చివరి తేదీని జూన్ 30, 2020 వరకూ పొడిగించడం.

· జూన్ 2020 చవరి వరకూ జి.ఎస్.టి. రిటర్న్స్ దాఖలు చేసే అవకాశం

· 2020 జూన్ 30 వరకూ 24X7 గంటల పాటు కస్టమ్ క్లియరెన్స్

· డెబిట్ కార్డు దారులు ఏ ఎ.టి.ఎం.ల నుంచైనా 3 నెలల పాటు ఉచితంగా నగదు ఉపసంహరించుకునే అవకాశం.

· మోటారు వాహన మరియు ఆరోగ్య బీమా విధానాల కోసం 2020 మే 15 లోపు చెల్లింపులను అనుమతించడం.

· తప్పనిసరైన బోర్డు సమావేశాలను సెప్టెంబర్ 30 వరకూ 60 రోజుల పాటు పొడిగించడం.

· ఇ-ఓటింగ్ / సరళీకృత ఓటింగ్ సదుపాయంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అసాధారణ సాధారణ సమావేశాలను అనుమతించడం.



## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేపట్టిన చర్యలు

· నగదు రిజర్వు నిష్పత్తి (సి.ఆర్.ఆర్) తగ్గించడం వల్ల 1లక్ష 37 వేల కోట్ల ద్రవ్యత పెరిగింది.

· ఇన్వెస్ట్ మెంట్ గ్రేడ్ కార్పొరేట్ బాండ్లు, కమర్షియల్ పేపర్ మరియు కన్వర్టిబుల్ కాని డిబెంచర్లలో తాజా అమలు చేయడానికి 1 లక్ష 50 కోట్ల టార్గెటెడ్ లాంగ్ టర్మ్ రెపో ఆపరేషన్స్ (టి.ఎల్.టి.ఆర్.ఓ)

· ఇన్వెస్ట్ మెంట్ గ్రేడ్ బాండ్లు, కమర్షియల్ పేపర్ మరియు ఎన్.బి.ఎఫ్.సి.లు మరియు ఎం.ఎఫ్.ఐ.ల కన్వర్టిబుల్ డిబెంచర్లలో పెట్టుబడి పెట్టడానికి50 వేల కోట్ల రూపాయల టి.ఎల్.టి.ఆర్.ఓ.

· మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ (ఎం.ఎస్.ఎఫ్) కింద తక్షణమే రుణాలు తీసుకోవడానికి బ్యాంకుల పరిమితిని పెంచింది. బ్యాంకిగ్ వ్యవస్థ తగ్గిన ఎం.ఎస్.ఎఫ్. రేటు వద్ద అదనంగా 1 లక్ష 37 వేల కోట్ల రూపాయల లిక్విడిటీని పొందడానికి వీలు కల్పిస్తుంది.



# రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేపట్టిన చర్యలు

· పాలసీ రెపో రేటు వద్ద మొత్తం 50 వేల కోట్లకు నాబార్డ్, ఎస్.ఐ.డి.బి.ఐ మరియు ఎన్.హెచ్.బి.లకు ప్రత్యేక రీ ఫైనాన్స్ సౌకర్యాల ప్రకటన.

· తీవ్రతరం చేసిన ద్రవ్య ఒత్తిడిని తగ్గించడానికి మ్యూచువల్ ఫండ్ల కోసం 50 వేల కోట్ల ప్రత్యేక లిక్విడిటీ సౌకర్యం (ఎస్.ఎల్.ఎఫ్.) ప్రారంభించినట్లు ప్రకటన.

· అన్ని టర్మ్ లోన్లకు సంబంధించి వాయిదాల చెల్లింపు మరియు వర్కింగ్ క్యాపిటల్ సౌకర్యాలపై వడ్డీని చెల్లించడం పై మూడు నెలల తాత్కాలిక నిషేధం.

· మార్జిన్లు తగ్గించడం ద్వారా వర్కింగ్ క్యాపిటర్ ఫైనాన్సింగ్ సడలింపు.

· వాణిజ్య రియల్ ఎస్టేట్ రంగానికి ఎన్.బి.ఎఫ్.సి.లు ఇచ్చే రుణాల కోసం, వాణిజ్య కార్యకలాపాల (డి.సి.సి.ఓ ప్రారంభానికి తేదీని పొడిగించేందుకు ఒక ఏడాది అదనపు సమయం ఇవ్వబడింది.



# ఎం.ఎస్.ఎం.ఈ.లతో సహా వ్యాపారాలు

1. ఎం.ఎస్.ఎం.ఈ.లతో సహా 3 లక్షల కోట్ల రూపాయల వ్యాపారాల కోసం కొలాటరల్ ఫ్రీ ఆటోమేటిక్ లోన్స్.
2. ఎం.ఎస్.ఎం.ఈ. లకు 20 వేల కోట్ల సబార్డినేట్ డెబిట్.
3. ఎం.ఎస్.ఎం.ఈ. ఫండ్ ఆఫ్ ఫండ్స్ ద్వారా 50 వేల కోట్ల ఈక్విటీ ఇన్ ఫ్యూజన్
4. ఎం.ఎస్.ఎం.ఈ.లకు కొత్త నిర్వచనం.
5. 200 కోట్ల రూపాయల వరకూ గ్లోబల్ టెండర్లకు అనుమతి లేదు
6. ఎం.ఎస్.ఎం.ఈ.ల కోసం ఇతర జోక్యాలు
7. మరో 3 నెలలు వ్యాపారాలు మరియు కార్మికులకు రూ. 2500 కోట్ల ఈ.పి.ఎఫ్. మద్దతు.
8. వ్యాపారాలు మరియు కార్మికుల కోసం 3 నెలల పాటు ఈ.పి.ఎఫ్. కంట్రిబ్యూషన్ 6,750 కోట్ల మేర తగ్గించబడింది.
9. ఎన్.బి.ఎఫ్.సి / హెచ్.సి.లు / ఎం.ఎఫ్.ఐ.లకు 30 వేల కోట్ల రూపాయల లిక్విడిటీ సౌకర్యం
10. ఎన్.బి.ఎఫ్.సి. కి 45 వేల కోట్ల రూపాయల పాక్షిక క్రెడిట్ హామీ పథకం 2.0.
11. డిస్కామ్ లకు 90 వేల కోట్ల లిక్విడిటీ ఇంజెక్షన్
12. కాంట్రాక్టర్లకు ఉపశమన సహాయం.
13. ఆర్.ఈ.ఆర్.ఎ. కింద రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల నమోదు మరియు పూర్తి చేసే తేదీల పొడగింపు.
14. టి.డి.ఎస్ / టి.సి.ఎస్. తగ్గింపుల ద్వారా 50 వేల కోట్ల రూపాయల ద్రవ్యత
15. ఇతర ప్రత్యక్ష పన్ను చర్యలు
16. ఇతర ప్రత్యక్ష పన్ను చర్యలు

# 3 లక్షల కోట్ల రూపాయల కొలేటరల్ ఫ్రీ ఆటోమేటిక్

· కోవిడ్ -19 కారణంగా వ్యాపారాలు / ఎం.ఎస్.ఎం.ఈ.లు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. కార్యాచరణ బాధ్యతలను తీర్చడానికి, ముడిసరుకు కొనుగోలు చేయడానికి మరియు వ్యాపారాన్ని పునఃప్రారంభించడానికి అదనపు నిధులు అవసరం.

· నిర్ణయం: 2020 ఫిబ్రవరి 29 నాటికి మొత్తం బకాయి క్రెడిట్‌లో 20% వరకు బ్యాంకులు మరియు ఎన్.బి.ఎఫ్.సి.ల నుంచి వ్యాపారాలు / ఎం.ఎస్.ఎం.ఈ.లకు అత్యవసర క్రెడిట్ లైన్

· 25 కోట్ల రూపాయల బకాయిలు కలిగిన వారికి 100 కోట్ల రూపాయల టర్నోవర్ అర్హత.

· తీసుకున్న లోన్లు తిరిగి చెల్లించేటప్పుడు 12 నెలల తాత్కాలిక నిషేధంతో 4 సంవత్సరాల నిడివి కలిగి ఉండడానికి రుణాలు

· ఆసక్తి నింపే దిశలో

· ప్రధాన మరియు వడ్డీ పై బ్యాంకులు మరియు ఎన్.బి.ఎఫ్.సి.లకు 100 శాతం క్రెడిట్ గ్యారంటీ కవర్

· 2020 అక్టోబర్ 31 వరకూ పథకాన్ని పొందవచ్చు.

· గ్యారంటీ ఫీజు లేదు. తాజా కొల్లాటరల్ లేదు.

· 45 లక్షల యూనిట్లు వ్యాపార కార్యకలాపాలను తిరిగి ప్రారంభిచడంతో పాటు ఉద్యోగాలను కాపాడే అవకాశాలు ఉన్నాయి.



## ఒత్తిడి ఎదుర్కొంటున్న ఎం.ఎస్.ఇలకు రూ 20,000 కోట్ల రూపాయల సబార్డినేట్ రుణం

- ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఎం.ఎస్.ఎం.ఇలకు ఈక్విటీ మద్దతు అవసరమౌతుంది
- సబార్డినేట్ రుణం కింద భారత ప్రభుత్వం రూ 20,000 కోట్లు కేటాయింపుకు వీలు కల్పిస్తుంది.
- రెండు లక్షల ఎం.ఎస్.ఎం.ఇలకు ప్రయోజనం కలిగే అవకాశం
- ప్రస్తుతం పనిచేస్తున్న, ఎన్.పి.ఎ లేదా ఒత్తిడి  ఎదుర్కొంటున్న వాటికి అర్హత
- సిజిటిఎంఎస్ఇకి భారత ప్రభుత్వం అందించనున్న రూ 4000 కోట్ల మద్దతు
- సిజిటిఎంఎస్ఇ బ్యాంకులకు  పాక్షిక క్రెడిట్ గ్యారెంటీని  కల్పిస్తుంది.
- ఎం.ఎస్.ఎం.ఇ ప్రమోటర్లకు బ్యాంకులచే రుణాలు, దానిని ప్రమోటర్లు ఈక్విటీగా యూనిట్ లో పెడతారు





## ఫండ్ ఆఫ్ ఫండ్ నుంచి ఎం.ఎస్.ఎం.ఇలలో రూ 50,000 కోట్ల ఈక్విటీ కి అవకాశం

- ఎం.ఎస్.ఎం.ఇలు ఈక్విటీకి సంబంధించి తీవ్ర కొరతను ఎదుర్కొంటాయి.
- 10,000 కోట్ల రూపాయల కార్పస్‌తో  ఫండ్ ఆఫ్ ఫండ్స్ ఏర్పాటు చేయబడుతుంది.
- వృద్ధికి అవకాశం, వయబిలిటి కలిగిన ఎంఎస్ఎంఇలకు ఈక్విటీ ఫండింగ్ అందించడం జరుగుతుంది
- ఫండ్ ఆఫ్ ఫండ్‌ను ఒక మదర్ ఫండ్ , మరికొన్ని డాటర్ ఫండ్ల ద్వారా నిర్వహించడం జరుగుతుంది
- డాటర్ ఫండ్స్ స్థాయిలో రూ 50,000 కోట్ల లీవరేజ్ కు ఫండ్ స్వరూపం సహాయపడుతుంది.
- ఎం.ఎస్.ఎం.ఇ  పరిమాణం విస్తరణకు, సామర్ధ్యం పెంపునకు ఉపయోగపడుతుంది.
- స్టాక్ ఎక్స్చేంజ్ ల ప్రధాన బోర్డులలో లిస్ట్ అయ్యేందుకు ఎంఎస్ఎంఇలను ప్రోత్సాహం.



# ఎంఎస్ఎంఇల కొత్త నిర్వచనం

• వివిధ ప్రయోజనాల నుంచి ఎదిగిన ఎం.ఎస్.ఎం.ఇలో తక్కువ పరిమితికి సంబంధించిన నిర్వచనం ఒకరకమైన భయాన్ని కల్పించి ,ఎదగాలనే కోరికను చంపివేస్తున్నది
• దీనిని సవరించాలని ఎంతో కాలంగా డిమాండ్ ఉంది.

**ప్రకటన:**

• ఎం.ఎస్.ఎం.ఇ ల నిర్వచనాన్ని సవరిస్తారు
• పెట్టుబడి పరిమితిని ఎగువకు సవరిస్తారు
• టర్నోవర్‌కు సంబంధించి అదనపు ప్రమాణాలు కూడా చేరుస్తారు.
• తయారీ, సేవారంగాల మధ్య వ్యత్యాసాన్ని తొలగించనున్నారు
• ఇందుకు అవసరమైన చట్టపరమైన సవరణలను తీసుకువస్తారు.



# ఎంఎస్ఎంఇల ప్రస్తుత, సవరించిన నిర్వచనాలు

సత్యమేవ జయతే
Goverment Of India

## ప్రస్తుత ఎం.ఎస్.ఎం.ఇ వర్గీకరణ

### ప్రమాణం: ప్లాంట్, యంత్రాలు లేదా పరికరాలపై పెట్టుబడి

| వర్గీకరణ | సూక్ష్మ | చిన్న | మధ్యతరహా |
|---|---|---|---|
| మాన్యుఫాక్చరింగ్ ఎంటర్ప్రైజ్‌లు | రు25 లక్షలకంటేతక్కువ పెట్టుబడి | రు 5 కోట్ల కంటే తక్కువపెట్టుబడి | రు 10 కోట్ల కంటే తక్కువ పెట్టుబడి |
| సర్వీస్ ఎంటర్ప్రైజ్‌లు | రు 10 లక్షల కంటే తక్కువ పెట్టుబడి | రూ 2 కోట్ల కంటే తక్కువ పెట్టుబడి | రూ 5 కోట్ల కంటే తక్కువ పెట్టుబడి |

## సవరించిన ఎం.ఎస్.ఎం.ఇ వర్గీకరణ

### మిశ్రమ ప్రమాణం : పెట్టుబడి వార్షిక టర్నోవర్

| వర్గీకరణ0 | సూక్ష్మ | చిన్న | మధ్యతరహా |
|---|---|---|---|
| మాన్యుఫాక్చరింగ్, సర్వీసెస్ | కోటికంటే తక్కువ పెట్టుబడి 5 కోట్ల కంటే తక్కువ టర్నోవర్ | రూ10 కోట్ల కంటే తక్కువ పెట్టుబడి, రూ.50 కోట్ల కంటె తక్కువ టర్నోవర్ | రూ 20 కోట్ల కంటె తక్కువ పెట్టుబడి రూ100 కోట్ల కంటె తక్కువ టర్నోవర్ |

# రూ 200 కోట్ల వరకు గ్లోబల్ టెండర్లు అనుమతించబడవు

- భారతీయ ఎం.ఎస్ ఎం.ఇలు , ఇతర కంపెనీలు తరచూ విదేశీ కంపెనీలనుంచి అనుచిత పోటీని ఎదుర్కొంటున్నాయి.
- అందువల్ల రూ 200 కొట్ల రూపాయలవరకూ ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్ టెండర్లలో గ్లోబల్ టెండర్లను అనుమతించరు.
- ఇందుకు సంబంధించి జనరల్ ఫైనాన్షియల్ నిబంధనల సవరణలు తీసుకువస్తారు
- ఇది స్వావలంబిత భారత దేశం దిశగా ముందడుగు (ఆత్మనిర్భర భారత్), అలాగే మేక్ ఇన్ ఇండియాకు మద్దతుగా ఉంటుంది.
- ఇది ఎంఎస్ఎంఇలు తమ వ్యాపారం పెంచుకోవడానికి కూడా ఉపకరిస్తుంది



# ఎం.ఎస్.ఎం.ఇల కోసం ఇతర చర్యలు

• ఎం.ఎస్.ఎం.ఇలు ప్రస్తుతం కోవిడ్ కారణంగా మార్కెటింగ్,లిక్విడిటి సమస్యలను ఎదుర్కొంటున్నాయి

• ట్రేడ్ ఫెయిర్‌లు, ఎగ్జిబిషన్లకు బదులుగా ఎం.ఎస్.ఎం.ఇలకు ఈ - మార్కెట్ లింకేజ్ ప్రోత్సహించడం జరుగుతుంది.

• ఈ - మార్కెట్ ప్లేస్ తయారుచేసిన డాటా ఉపయోగించి ట్రాన్సాక్షన్ ఆధారిత లెండింగ్ నుపెంచేందుకు ఫిన్‌టెక్ ను ఉపయోగిస్తారు.

• ప్రభుత్వం నుంచి, సెంట్రల్ పబ్లిక్ సెక్టర్ అండర్‌టేకింగ్ లనుంచి ఎం.ఎస్.ఎం.ఇలకు బకాయిల సెటిల్‌మెంట్‌కను ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది.

•.ప్రభుత్వం, సిపిఎస్ఇ లనుంచి ఎం.ఎస్.ఎం.ఇలకు అందవలసిన వాటిని 45 రోజులలో విడుదల చేస్తారు.



# బిజినెస్, వర్కర్లకు 3 నెలలపాటు రూ 2500 కోట్ల మేరకు ఇపిఎఫ్ మద్దతు



• తిరిగి కార్యకలాపాలు ప్రారంభించే సమయానికి వ్యాపారాలపై ఆర్థిక ఒత్తిడి కొనసాగుతుంది

• ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ ప్యాకేజ్ (పిఎంజికెపి) కింద,ఉద్యోగి 12 శాతం కంట్రిబ్యూషన్ , యజమాని 12 శాతం కంట్రిబ్యూషన్‌ను అర్హత కలిగిన సంస్థల విషయంలో ఇపిఎఫ్ ఖాతాలో జమచేయడం జరిగింది.

• దీనిని ఇంతకు ముందు జీతం నెలలైన మార్చి, ఏప్రిల్ , మే 2020 కి సమకూర్చడం జరిగింది

• దీనిని మరో మూడునెలలు అంటే జూన్, జూలై, ఆగస్టు 2020 జీతం నెలలకు కూడా ఈ మద్దతును వర్తింపచేస్తారు.

•. ఇది రూ 2500 కోట్ల లిక్విడిటీ ఉపశమనాన్ని 3.67 లక్షల ఎస్టాబ్లిష్ మెంట్‌లకు , 72.22 లక్షల సిబ్బందికి కల్పిస్తుంది.

## బిజినెస్ , వర్కర్లకు 3 నెలలపాటు ఇపిఎఫ్ కంట్రిబ్యూషన్ తగ్గింపు- రూ 6750 కోట్ల లిక్విడిటీ మద్దతు



- రాగల త్రైమాసికంలో వ్యాపారసంస్థలు తమ ఉత్పత్తులను పెంచడానికి మద్దతు అవసరమౌతుంది
- ఉద్యోగులు ఇంటికి తీసుకువెళ్లే జీతం మొత్తం ఎక్కువగా ఉండేలాచూడాలి అలాగే ప్రావిడెంట్ ఫండ్ బకాయిల విషయంలో ఎంప్లాయర్లకు ఉపశమనం కల్పించాలి
- ఇందుకు  ఎంప్లాయర్, ఎంప్లాయీ పి.ఎఫ్ కంట్రిబ్యూషన్ ను  ఇపిఎఫ్ పరిధికిందికి వచ్చే  సంస్థలకు రాగల మూడు నెలలు, ప్రస్తుతం ఉన్న 12 శాతం నుంచి 10 శాతానికి తగ్గించడం జరుగుతుంది.
- సిపిఎస్ఇలు, రాష్ట్ర పిఎస్‌యులు మాత్రం ఎంప్లాయర్ కంట్రిబ్యూషన్ కింద 12 శాతాన్ని చెల్లిస్తాయి.
- ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ ప్యాకేజ్, దాని పొడిగింపు కింద  ,24% ఇపిఎఫ్ మద్దతుకు అర్హత లేని కార్మికులకు ఈ పథకం వర్తిస్తుంది
- ఇది ఇపిఎఫ్ఒ పరిధిలో ఉన్న సుమారు 6.5 లక్షల సంస్థలకు, ఇలాంటి 4.3 కోట్ల మంది ఉద్యోగులకు ఉపశమనం కలిగిస్తుంది
- .ఇది 3 నెలలు పైబడిన ఎంప్లాయర్లు, ఎంప్లాయీలకు రూ 6750 కోట్ల మేరకు లిక్విడిటీ కల్పిస్తుంది.

# ఎన్‌బిఎఫ్‌సిలు , హెచ్ఎఫ్సిలు, ఎంఎఫ్ఐ లకు రూ 30,000 కోట్ల ప్రత్యేక లిక్విడిటీ పథకం

• రుణ మార్కెట్‌లో ఎన్‌బిఎఫ్‌సిలు, హెచ్‌ఎఫ్‌సిలు , ఎం.ఎఫ్.ఐలు నిధులు సమకూర్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్నాయి.
• ప్రభుత్వం రూ 30,000 కోట్ల ప్రత్యేక లిక్విడిటీ పథకాన్ని ప్రారంభించనుంది.
• ఈ పథకం కింద ఎన్‌బిఎఫ్సి, హెచ్.ఎఫ్.సిలు, ఎం.ఎఫ్.ఐలకు చెందిన ఇన్‌వెస్ట్‌మెంట్ గ్రేడ్ డెట్ పేపర్లలో ప్రైమరీ, సెకండరీ మార్కెట్ లావాదేవీలలో పెట్టుబడి పెట్టడం జరుగుతుంది
• లిక్విడిటీని పెంచేందుకు ఆర్.బి.ఐ, ప్రభుత్వం తీసకునే చర్యలకు అనుబంధంగా ఉంటుంది.
• సెక్యూరిటీలు భారత ప్రభుత్వంచే పూర్తి గ్యారంటీ కలిగిఉంటాయి.
• ఇది ఎన్‌బిఎఫ్‌సిలు, హెచ్ఎఫ్సిలు ఎంఎఫ్ ఐలు, మ్యూచువల్ ఫండ్‌లకు లిక్విడిటీ మద్దతునిస్తుంది. ఫలితంగా మార్కెట్‌లో విశ్వాసం పెంచుతుంది,



# ఎన్‌బిఎఫ్‌సిలకు రూ 45,000 కోట్ల పాక్షిక రుణ గ్యారంటీ పథకం 2.0

- తక్కువ క్రెడిట్ రేటింగ్ కలిగిన ఎన్‌బిఎఫ్‌సిలు, హెచ్‌ఎఫ్‌సిలు, ఎం.ఎఫ్.ఐలు , ఎంఎస్ఎంఇలకు, వ్యక్తులకు తాజారుణంఇవ్వాలంటే లిక్విడిటీ అవసరం
- ప్రస్తుత పిసిజిఎస్ పథకాన్ని అలాంటి సంస్థల (లయబిలిటీ సైడ్ ఆఫ్ బ్యాలన్స్ షీట్)ప్రైమరీ బాండ్‌ల జారీ, సిపిల రుణాలకు వర్తింప చేస్తారు
- తొలి 20 శాతం నష్టాన్ని గ్యారంటార్ అంటే భారత ప్రభుత్వం భరిస్తుంది.
- ఎఏ పేపర్, అంతకంటే తక్కువ , అలాగే రేటింగ్ చేయని పేపర్ ఇన్వెస్ట్‌మెంటకు అర్హత కలిగి ఉంటుంది. ( ప్రత్యేకించి చాలా ఎం.ఎఫ్.ఐలకు పనికివచ్చేది)
- ఈ సథకం వల్ల రూ 45,000 లిక్విడిటీ సమకూరుతుంది



# విద్యుత్ డిస్కామ్ లలో రూ. 90,000 కోట్ల ద్రవ్యము నింపడం

* విద్యుత్ పంపిణీ కంపెనీల (డిస్కామ్ లు) రెవెన్యూ బాగా తగ్గిపోయింది
* మున్నెన్నడూ లేని విధంగా డిమాండ్ తగ్గిపోయి నగదు సమస్య తీవ్రంగా మారింది
* విద్యుత్ ఉత్పత్తి మరియు ప్రసార కంపెనీలకు  డిస్కామ్ లు ప్రస్తుతం చెల్లించవలసిన సొమ్ము -- రూ.  94,000 కోట్లు
* విద్యుత్ ఫైనాన్స్ కార్పొరేషన్ / గ్రామీణ విధ్యుత్ కార్పొరేషన్ లు వ్యాపారానికి రుణంగా రూ. 90,000 కోట్ల మేర సొమ్ము సమకూరుస్తాయి
* జెన్కోలకు డిస్కామ్ రుణాల ప్రత్యేక చెల్లింపుల కోసం  ప్రభుత్వ పూచీకత్తు మేరకు రుణాలు ఇవ్వడం జరుగుతుంది
* ప్రత్యేక కార్యకలాపాలు /సంస్కరణలకు సంధానం:  డిస్కామ్ ల ద్వారా వినియోగదారులకు  డిజిటల్ చెల్లింపులు జరిపే సౌకర్యం -- రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించవలసిన రుణాలను తీర్చడం.  ఆర్థిక మరియు నిర్వహణ నష్టాలను  తగ్గించేందుకు ప్రణాళిక
*  కేంద్ర ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి కంపెనీలు  డిస్కామ్ లకు  ధరలో తగ్గింపు ఇస్తాయి .  దానిని వినియోగదారులకు (పరిశ్రమలకు) ఇస్తారు



# కాంట్రాక్టర్లకు ఊరట

* అన్ని కేంద్ర సంస్థలు (రైల్వేలు, రోడ్డు రవాణా మరియు రహదారులు, కేంద్ర ప్రజా పనుల శాఖ, మొ. వంటివి) ఆరు నెలల వరకు గడువు పొడిగిస్తాయి ( కాంట్రాక్టరుకు ఎలాంటి ఖర్చులు లేకుండా)

* నిర్మాణ /పనులు మరియు వస్తువులు, సేవల కాంట్రాక్టులకు వర్తింపు

* పని పూర్తిచేయవలసిన బాధ్యత, మధ్యంతర లక్ష్యాలు మొ. మరియు పీపీపీ కాంట్రాక్టులకు రాయితీ గడువు పొడిగింపునకు కూడా వర్తింపు

* కాంట్రాక్టుల చేతుల్లో సొమ్ము ఆడేందుకు వీలుగా పని పూర్తయినంత మేరకు ప్రభుత్వ సంస్థలు బ్యాంకు గ్యారంటీలను విడుదల చేస్తాయి



# రేరా కింద రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల నమోదు మరియు పూర్తి చేయడానికి గడువు తేదీ పొడిగింపు

⁕ కోవిడ్ -19 మహమ్మారి వల్ల ప్రతికూల ప్రభావం పడి నిర్ణీత రేరా గడువు లోపల ప్రాజెక్టులు పూర్తి కాని సంకటం పొంచిఉన్నందువ గడువుతేదీని పొడిగించవలసిన అవసరం ఉంది

⁕ కేంద్ర గృహనిర్మాణ మరియు పట్టాన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ దిగువ సూచించిన మేరకు రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలకు మరియు వాటి నియంత్రణ సంస్థలకు సూచనలు జారీచేస్తుంది:

- కోవిడ్ -19ను రేరా కింద ఒక అనివార్య పరిస్థితి వల్ల తలెత్తిన ఘటనగా పరిగణించాలి
- ఎలాంటి వ్యక్తిగత దరఖాస్తుల అవసరం లేకుండా 2020, మార్చి 25వ తేదీ తరువాత గడువు ముగుస్తున్న నమోదిత ప్రాజెక్టుల నమోదు మరియు పూర్తిచేయు కాలాన్ని స్వబుద్ధితో ఆరు నెలలపాటు పొడిగించడం
- అవసరమైతే నియంత్రణ సంస్థలు పొడిగింపు కాలాన్ని మరో 3 నెలల వరకు పొడిగించవచ్చు.
- తాజా 'ప్రాజెక్టు నమోదు సర్టిఫికెట్ల'ను స్వయంగా కొత్త కాల వ్యవధి ప్రకారం జారీచేస్తారు
- రేరా కింద చట్టబద్ధంగా నిర్వర్తించవలసిన కార్యాలన్నింటికి కూడా పొడిగించిన కాలవ్యవధి వర్తిస్తుంది.

⁕ ఈ చర్యల వాళ్ళ రియల్ ఎస్టేట్ డెవలపర్లు ఎలాంటి వత్తిడి లేకుండా తమ ప్రాజెక్టులను పూర్తి చేసి కొనుగోలుదారులకు అందజేయగలరు. బుక్ చేసిన వారికి కొత్త కాలవ్యవధి ప్రకారం ఇళ్ళు అందజేయడం జరుగుతుంది.




## టిడిఎస్ / టిసిఎస్ రేట్లలో తగ్గింపు వల్ల రూ.50,000 కోట్ల ద్రవ్యం వచ్చి చేరుతుంది

⁕ పన్ను చెల్లింపుదారులు చేతుల్లో ఎక్కువ సొమ్ము ఉండేలా చూసేందుకు ఇప్పుడున్న టిడిఎస్ / టిసిఎస్ రేట్లను 25% తగ్గిస్తారు.

⁕ కాంట్రాక్టు, వృత్తి రుసుము , వడ్డీ, అద్దె, డివిడెండ్, కమిషన్, బ్రోకరేజి మొదలగు వాటికి టి డి ఎస్ తగ్గింపు రేట్లు వర్తిస్తాయి

⁕ ఈ తగ్గింపు 2020-21 ఆర్థిక సంవత్సరంలో మిగిలిన కాలానికి అంటే రేపటి నుంచి 2021, మార్చి 31 వరకు వర్తిస్తుంది.


*** ఈ చర్య వల్ల రూ. 50,000 కోట్ల ద్రవ్యం వ్యవస్థలోకి వస్తుంది**



# ప్రత్యక్ష పన్నుల ఇతర చర్యలు

* ధార్మిక ట్రస్టులు మరియు యాజమాన్య, భాగస్వామ్య, ఎల్ ఎల్ పై మరియు సహకార సంస్థల వంటి కార్పొరేటేతర వ్యాపారాలు మరియు వృత్తుల వారికి సంబంధించి పెండింగులో ఉన్న అన్ని ముజేరాలను తక్షణం చెల్లించడం జరుగుతుంది.


* 2019-20 ఆర్థిక సంవత్సరం ఆదాయపు పన్ను రిటర్న్ ల దాఖలు గడువును 31 జూలై , 2020 మరియు 31 అక్టోబర్, 2020 నుంచి 30 నవంబర్, 2020కి మరియు టాక్స్ అడిట్ ను 30 సెప్టెంబర్, 2020 నుంచి 31 అక్టోబర్, 2020కి పొడిగించారు.



# ప్రత్యక్ష పన్నుల ఇతర చర్యలు

* కాలదోషం పట్టడం వల్ల ఆదాయపు పన్ను మదింపు సమయాన్ని 30 సెప్టెంబర్, 2020 నుంచి 31 డిసెంబర్, 2020కి మరియు 31 మార్చి, 2021కి కాలదోషం పట్టే వాటి మదింపు గడువును 30 సెప్టెంబర్, 2021 వరకు పొడిగిస్తారు.

* అదనపు సొమ్ము లేకుండా వివాద్ సే విశ్వాస్ స్కీము చెల్లింపులు జరిపే గడువు తేదీన 31 డిసెంబర్, 2020 వరకు పొడిగించారు.



# ధన్యవాదాలు